# ప్రశాంత జీవనానికి పదునెనిమిది సూత్రాలు

: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# గురుదేవుల పరిచయము

శ్రీ దేవిశెట్టి చలపతిరావుగారు 1946 సెప్టెంబర్ 12వ తేదీన గుంటూరు జిల్లా తుర్లపాడుగ్రామంలో జన్మించారు. తండ్రి వీరరాఘవయ్య, తల్లి పుల్లమ్మ. వీరి నివాసం చిలకలూరిపేట. ప్రాధమికవిద్య తుర్లపాడు గ్రామంలోను, ఉన్నత విద్య చిలకలూరిపేటలోను అభ్యసించి, బాపట్ల వ్యవసాయకళాశాల నుండి B.Sc. (Ag.) ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

పూవు పుట్టగానే పరిమళిస్తుందనే నానుడి ప్రకారం 4 సంవత్సరాల వయస్సు నుండి 8 సంవత్సరాల వయస్సు వరకు వీరి నోటి నుండి ఏ వాక్కు వస్తే అలాగే జరిగేది. పూర్వజన్మసంస్కారం వల్ల వీరు 12 సంవత్సరాల వయస్సు నుండే రామాయణ, భారత, భాగవత గ్రంధాలను, పురాణాలు - ప్రబంధాలను అధ్యయనం చేయటం ప్రారంభించారు. ప్రత్యేకంగా మహాభారతంపై విశేషమైన ఆసక్తి కలిగి, 20 సంవత్సరాలకుపైగా ఆంధ్రమహాభారతం, సంస్కృతమహాభారత గ్రంధాలపై తీవ్ర పరిశోధనలు గావించి, చిలకలూరిపేటలో 1988 నుండి 1992 వరకు ధారావాహిక ప్రవచనములు చేసి, శ్రోతల ప్రశ్నలకు అప్పటికప్పుడే జవాబులిస్తూ వారికి సందేహనివృత్తి గావించారు.

1990 నుండి చిలకలూరిపేట చిన్మయమిషన్ కార్యదర్శిగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను, హోమాలను, పూజలను, గీతాజ్ఞానయజ్ఞాలను, సత్సంగాన్ని నిర్వహించారు. 1994 లో 'ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాన్ని' స్థాపించి, ప్రసన్న బండ్లమాంబ శ్రీ రాజమాతాదేవి వారిచే ప్రారంభింపజేశారు. అప్పటి



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

నుండి ప్రతిరోజూ సత్సంగము, ప్రతినెల గీతాపారాయణలతోబాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, గీతాజయంతి, శంకరాచార్యజయంతి, రమణమహర్షిజయంతి, ఆషాఢ - కార్తీక - మాఘ - వైశాఖ పౌర్ణమిల యందు ఆధ్యాత్మిక సదస్సులు, జన్మదినోత్సవం, విజ్ఞానయాత్రలు, వనసమారాధనలు, ధ్యానతరగతులు, వార్షికోత్సవం మొదలగు అనేక కార్యక్రమాలను జరుపుకొనుటలోను, నిరంతర జప, ధ్యాన, ఆత్మవిచారణ, సాక్షీభావన, బ్రహ్మనిష్ఠ మౌ||న సాధనలతో, పూర్తి ఆధ్యాత్మిక జీవితాలను గడుపుటలోను, మాకు సదా మార్గదర్శకులుగా ఉండి మా వెన్నుతట్టి, చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న కర్మయోగులు, జ్ఞాన ప్రపూర్ణులు మా గురుదేవులు.

భగవంతుడు నిర్దేశించినబాటలో పయనిస్తూ, తనలో నిక్షిప్తమైయున్న ఆధ్యాత్మికజ్ఞానాన్ని పదిమందికీ పంచాలనే సంకల్పంతో 1996 నుండి వివిధ పట్టణాలలో ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞముల ద్వారా భగవద్గీత, ప్రకరణ గ్రంథాలైన శంకరాచార్యులవారి భజగోవిందం, తత్వబోధ, ఆత్మబోధ, వివేకచూడామణి, అద్వైతసారం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, అపరోక్షానుభూతి, శ్రీ సదాశివబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆత్మవిద్యావిలాసం, శంభునటనం, భగవాన్ శ్రీ రమణమహర్షుల వారి ఉపదేశసారం, నారదభక్తిసూత్రములు, బ్రహ్మసూత్రములు, ఇంకా రామాయణ, భారత, భాగవతములు, అలాగే ఈశ, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, తైత్తిరీయ, సూర్య, మొదలగు 108 ఉపనిషత్తులపైనను ప్రవచనములు చేస్తూ జ్ఞానసుగంధాలను నలువైపుల ప్రసరింపజేస్తున్నారు. ఇప్పటివరకు చిలకలూరిపేట, విజయవాడ ధర్మల్



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

పవర్ స్టేషన్, రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్, వినుకొండ, శ్రీశైలం, కాశీ, తిరువణ్ణామలై, నెల్లూరు, బాపట్ల మొదలగుచోట్ల 180 'ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞము'లను చేశారు. 1998 లో వి.టి.పి.యస్. ఎ.కాలనీ యందు 108 హోమకుండాలతో వాసుదేవ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.

1993లో భగవద్గీత ప్రవచనముల ముగింపు సందర్భంగాను, 2001లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపు సందర్భంగా చిలకలూరిపేటలోను; 1999లో భగవద్గీత ప్రవచనముల ముగింపుసందర్భంగాను, 2002లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపుసందర్భంగా వి.టి.పి.యస్.లోను శిష్యులందరూ గురుదేవులను ఘనంగా సన్మానించారు. 2006లో 100 జ్ఞానయజ్ఞాలు పూర్తిగావించిన సందర్భంగా శిష్యులందరూ కలసి 'జ్ఞానప్రపూర్ణ' బిరుదుతోను, 2011లో మహాభారత పరిశోధనలో గురుదేవుల కృషికి 'అభినవ వ్యాస' బిరుదుతోను గురుదేవులను సత్కరించటం జరిగింది.

1994లో సామాన్యులకు కూడా వేదాంత విషయాలు సులభంగా అర్థమయ్యేరీతిలో గురుదేవులు 'కర్మసిద్ధాంతం' అనే చిన్న గ్రంథాన్ని రచించి ప్రచురింపజేశారు. తిరిగి 2002, 2008, 2009లోను పునర్ముద్రణ జరిగింది. 1998లో శుక్లయజుర్వేదమునందలి 'ఈశావాస్యోపనిషత్తు' పై అందరికి అర్థమయ్యే విధంగా సరళమైన, వాడుకభాషలో విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. 1999లో శంకరాచార్యులవారి 'భజగోవిందం' పై అందరికీ అతి సులభంగా అర్థమయ్యే విధంగా, ఎంతో వివరంగా, వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. తిరిగి 2009లో ద్వితీయ ముద్రణ జరిగింది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

'భగవద్గీత' అనగానే "అమ్మో! అది మనలాంటి సామాన్యులకు కాదు" అనుకొనేవారు "భగవద్గీతను ఇంత తేలికగా అర్థం చేసుకోగలమా?" అనుకొనేటట్లు ప్రవచనములు చేస్తున్న గురుదేవులు 2011లో 1, 2 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2012లో భగవాన్ రమణమహర్షుల "ఉపదేశసారము"నకు, సామవేదం నుండి గ్రహించబడిన 'కేనోపనిషత్తు'కు విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. ఇవిగాక 'శ్రీ నారదభక్తిసూత్రాలు', శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం', 'ఆత్మబోధ' పై ఎంతో వివరణాత్మకంగా, సోదాహరణంగా, విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. 2013 లో శ్రీ సదాశివబ్రహ్మేంద్రసరస్వతి స్వామివారి 'ఆత్మవిద్యావిలాసం', భగవద్గీత 3, 4, 5 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2015లో భగవద్గీత 6 నుండి 17 అధ్యాయములు ప్రచురింపచేశారు. ప్రస్తుతం ముండకోపనిషత్తు, కఠోపనిషత్తు, మాండూక్యోపనిషత్తు , భగవద్గీత 18 అధ్యాయములు ప్రచురణకు సిద్ధం చేయబడుతున్నాయి.

ఇవిగాక విజయవాడ నుండి వెలువడే ***ధ్యానమాలిక*** మాసపత్రికలో 2008 నుండి భగవద్గీతను, 2009 నుండి మహాభారతమును ధారావాహికంగా ప్రచురిస్తున్నారు. ఇక దేశవిదేశాలలోనున్న తెలుగువారు ఈ జ్ఞానాన్ని గ్రహించటానికి వీలుగా www.srichalapathirao.com పేరుతో ఒక వెబ్సైట్ ను ప్రారంభించటం జరిగింది. దీని ద్వారా *ఆధ్యాత్మిక జ్ఞానపీఠం* కార్యక్రమాలను, గురుదేవుల ప్రవచనాలను, గురుదేవుల వివిధ రచనలను,



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

భజనలు, కీర్తనలను వినవచ్చును, చదువవచ్చును, డౌన్లోడ్ చేసుకొనవచ్చును. ఇక వివిధ గ్రంధాలపై గురుదేవుల ప్రవచనములను CD.ల రూపంలోను, వీడియో DVD ల ద్వారా, PEN Drive, External Hard Disk ద్వారా అందిస్తున్నారు.

ముందుముందు మోక్షమార్గంలో పయనించే ఎందరికో మార్గ నిర్దేశనం చేయగల ఎన్నో గ్రంధాలు ముముక్షుజనావళిని తరింపజేయుటకు అందుబాటులోనికి రావాలని, అందుకు త్యాగధనులైన భక్తులు, సాధకులు, మోక్షార్ధులు ముందుకు రాగలరని భగవంతుని మనసారా ప్రార్ధిస్తున్నాను.

జ్ఞాన సూర్యునిలా ప్రకాశిస్తూ, నిస్వార్ధంగా తన సేవలను అందిస్తున్న కర్మయోగి, సనాతనమైన వైదికధర్మాన్ని ప్రచారంచేస్తూ, మాకు మార్గదర్శకులైన భగవంతుని ముద్దుబిడ్డ మా గురుదేవులను పరిచయం చేసే భాగ్యం నాకు కలిగించినందులకు భగవంతునికి శతసహస్రవందనములు సమర్పించుకుంటున్నాను.

- శ్రీమతి రావూరి అన్నపూర్ణ

కార్య నిర్వాహక అధ్యక్షులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

# ప్రశాంత జీవనానికి పదునెనిమిది సూత్రాలు

ఈ లోకంలో ప్రతి మానవుడు సుఖంగా, సంతోషంగా, ప్రశాంతంగా జీవించాలని కోరుకుంటాడు. ఏ రకమైన అలజడులు, అశాంతి, ఆందోళన, అసంతృప్తి లేకుండా జీవితం గడిచిపోవాలనుకుంటాడు. బాగా డబ్బు, సంపదలు, భోగభాగ్యాలు, విలువైన వస్తువులు, మంచి ఇల్లు, అందమైన భార్య, బుద్ధి మంతులైన బిడ్డలు ఉంటే ప్రశాంతంగా తన జీవితం గడిచిపోతుందని, ఆనందంగా ఉండవచ్చునని అనుకుంటాడు. కాని లోకంలో మన అనుభవం మాత్రం వేరుగా ఉంటున్నది. పైన చెప్పిన వాటిల్లో కొన్ని ఉన్నా - లేక అన్నీ ఉన్నా కూడా ఎప్పుడూ ప్రశాంతంగా, హాయిగా, సంతోషంగా జీవించటం అనేది కుదరదు. ఏవో సమస్యలు, కష్టాలు, దుఃఖాలు వస్తూనే ఉంటాయి. అవి మన ప్రశాంతతను చెడగొడుతూనే ఉంటాయి. అలాంటి స్థితిలో కూడా మనం ప్రశాంతంగా జీవించటం ఎలా సాధ్యమౌతుంది?

మన ఆలోచనలను, మన ఆచరణను, మన పనులను, మనం మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలి. కొన్ని సూత్రాలను పాటించాలి. అప్పుడే ప్రశాంత జీవనం సాధ్యమౌతుంది. ఎలా మార్చుకోవాలి? ఏ సూత్రాలను పాటించాలి?-



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

(1) మన ప్రశాంతతను చెడగొట్టి అశాంతిని కలిగించేవి మనకు వచ్చే కష్టాలు దుఃఖాలే. మరి వాటినెలా ఎదుర్కోవాలి?ఈ సందర్భంలో మనం కొన్ని సత్యాలను తెలుసుకోవాలి అవేమిటంటే -

నీవు కోరినా కోరకపోయినా నీవు పూర్వంలో చేసిన కర్మల ఫలితంగా, రావలసిన సమయంలో సుఖాలు ఎలా వచ్చి తీరతాయో - అలాగే నీవు కోరకపోయినా నీ పూర్వజన్మకర్మల ఫలితంగా రావలసిన సమయంలో కష్టాలు తప్పక వచ్చి తీరతాయి - అని నీవు గ్రహించాలి. అంతేకాదు ఈ కష్టాలు, దుఃఖాలు రాకుంగా తప్పించుకొనే ఉపాయం ఏమీ లేదని కూడా తెలుసుకోవాలి. ఈ కష్టాలను, దుఃఖాలను రాకుండా తప్పించుకోవటానికి పూజలు, వ్రతాలు, యజ్ఞాలు, దానాలు, తపస్సులు చేయవచ్చు గదా! అనుకుంటావేమో - ఇవన్నీ భవిష్యత్తులో నీకు మంచి ఫలితాలనిచ్చే సత్కర్మలే గాని ఇప్పటి కష్టాలను తప్పించుకోవటానికి పనికిరావు అని గ్రహించాలి. ఎలాగూ తప్పించుకొనుటకు వీలులేని ఈ కష్టాలను, దుఃఖాలను తప్పక అనుభవించి తీరవలసిందే. కాకపోతే భగవంతుని బిడ్డగా - భగవంతుని భక్తునిగా వాటిని అనుభవిస్తుంటే తీవ్రత తగ్గుతుంది. ఎలా ? -

ఈ కష్టాలు దుఃఖాలు కలిగినప్పుడు వాటిని తలచుకొని కుమిలిపోకుండా, క్రుంగిపోకుండా ఇలా భావన చెయ్యి.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

i) ఈ కష్టాలు కలకాలం ఉండవని, కష్టం తర్వాత వచ్చేది సుఖమేనని, కష్టసుఖాలు రెండూ రాకడ పోకడ కలిగినవని భావిస్తూ నిబ్బరంగా ఉండు. వచ్చే సుఖాన్ని తలచుకొంటూ ఉండు.

ii) కష్టాలనేవి మనుషులకు రాక మ్రానులకొస్తాయా? అని, అసలు కష్టాలు, దుఃఖాలు రాని, లేని మనుషులు ఎక్కడ ఉంటారు? అని భావించు.

iii) మనకు సుఖాలనేవి వచ్చినవంటే మనం పూర్వజన్మలలో చేసుకున్న పుణ్యం ఖర్చైపోతున్నదని - అలాగే మనకు కష్టాలు, దుఃఖాలు వచ్చినవంటే మనం పూర్వజన్మలలో చేసుకున్న పాపాలు ఖర్చైపోతున్నాయని తెలుసుకొని, మన పాపాలు తరిగిపోతున్నందుకు సంతోషించాలి. అలా భావించి, సంతోషిస్తూ కష్టాలను అనుభవించాలి. అప్పుడే బాధలో కూడా సౌఖ్యాన్ని దర్శించటం కుదురుతుంది.

iv) కష్టాలు దుఃఖాలు మనకు భగవంతుణ్ణి గుర్తు చేస్తాయని; మనను భగవంతుని దగ్గరకు చేరుస్తాయని - అలాగే సుఖాలు గనుక అయితే మత్తు కలిగించి భగవంతునికి దూరం చేస్తాయని - విశ్వసించి - భగవంతుని దగ్గరకు చేర్చే కష్టాలే నాకు మంచిది అని భావిస్తే దుఃఖభారం తగ్గుతుంది.

(2) సాధారణంగా భవిష్యత్తును గురించి ఆలోచించటం వల్లనే భయాలు కలుగుతాయి. ఆరోగ్యం చెడుతుందేమో - ఆదాయం తగ్గిపోతుందేమో - ఖర్చులు పెరిగిపోతాయేమో - వృద్ధాప్యంలో

నన్ను సరిగ్గా చూస్తారో లేదో అనే బెంగతో మనశ్శాంతిని చెడగొట్టుకుంటారు ఎందరో. కనుక భవిష్యత్తును గురించి ఆలోచించటం కాక వర్తమానంలో జీవించాలి. శరీర పోషణ గురించి - కుటుంబ పోషణ గురించి ఆత్రుత చెందరాదు. నీవు చేసే పని ఏదైతే ఉందో దానిని ప్రశాంత మనస్సుతో, సద్బుద్ధితో, నిజాయితీతో ఆచరించు. దానివల్ల వచ్చే దాన్ని భగవంతుని ప్రసాదంగా స్వీకరించు. లభించిన దానితో సంతృప్తి చెందు. ఉన్నదానితో సంతృప్తి చెందే వాడే అందరికన్న అదృష్టవంతుడు. ఇంత వస్తేనే ఇంత ఉంటేనే సుఖం - సంతోషం అని భావించకు. సర్వము భగవంతుని ఇచ్ఛప్రకారమే జరుగుతుందని తెలుసుకో. దానితో ఏ విధమైన అశాంతి లేకుండా ప్రశాంతంగా ఉంటావు.

(3) లౌకికమైన గుర్తింపు కోసం గాని, కీర్తిప్రతిష్ఠల కోసం గాని ప్రాకులాడవద్దు. ప్రజల మెప్పు కాదు నీకు కావలసింది. పరమాత్మ మెప్పు కావాలి. కనుక భగవంతుని ఆశీర్వాదం కొరకు, భక్తుల యొక్క, మహాత్ముల యొక్క ఆశీర్వాదం కొరకు ప్రయత్నించు, అదే నీవు సాధించవలసింది. మహాత్ముల యొక్క, గురువుల యొక్క, జ్ఞానుల యొక్క సందేశాలకు గొప్ప విలువనిచ్చి ఆ సందేశాలకు అనుగుణంగా నడుచుకో. ఎక్కువ సమయం ఆంతరంగిక ప్రార్థన, జపం, ధ్యానం, స్వాధ్యాయం, నామస్మరణ మొ||న తేలిక పాటి సాధనలతో ఎక్కువ


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

సమయం గడుపు. ఇవన్నీ మనస్సుకు ప్రశాంతతనిస్తాయి. దైవానుగ్రహానికి నిన్ను పాత్రుణ్ణి చేస్తాయి.

(4) నీ పనేదో నీవు చేసుకొని ప్రశాంతంగా ఉండు. ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోవద్దు. ఇతరుల తప్పులను ఎంచటానికి మనమెవరం? భగవంతుడు మనలను న్యాయమూర్తిగా ఈ లోకంలోకి పంపించాడా? ఇక్కడ అన్ని పనులను, అందరి వ్యవహారాలను భగవంతుడే చూసుకుంటాడు. ఆయన భూత భవిష్యత్ వర్తమానాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఏంచేయాలో, ఎలా చేయాలో అలా చేస్తాడు. కాని మనమో - ఒక్క వర్తమానాన్నే దృష్టిలో పెట్టుకోగలం. కనుక మనకు న్యాయ నిర్ణయం చేసే శక్తిలేదు. అందువల్ల నీ పనేదో నీవు చేసుకో. ప్రశాంతంగా ఉండు.

(5) ఇతరులతో వాదనలకు దిగవద్దు. ఒకవేళ నీవు నీ వాదనలో గెలిచావనుకో. నీలో అహంకారం పెరుగుతుంది. అది నీ పతనానికి దారి తీస్తుంది. అలాగాక ఓడిపోయావనుకో. ఆత్మన్యూనతాభావం కలుగుతుంది. నీ మీద నీకు విశ్వాసం సడలిపోతుంది. అవతలి వాడిపై కోపం వస్తుంది. ఇది నీ మనసులోని ప్రశాంతతను చెడగొడుతుంది. కనుక వాదనలకు దిగవద్దు. రెటమతపు వాదనలు అసలే చేయరాదు. అది మూర్ఖత్వానికి దారితీస్తుంది. నిన్ను అశాంతి పాలు చేస్తుంది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

(6) మూర్ఖులైన వారికి మంచిని బోధించి సన్మార్గంలో పెట్టాలని ప్రయత్నించకు. దానివల్ల నీ సమయం వృధా అవుతుంది. మనశ్శాంతి కూడా దూరమౌతుంది.

(7) అన్నింటికన్నా ముఖ్యం ఓర్పు. క్షమాగుణం. ఎవరైనా - ఏ కారణం చేతనైనా నిన్ను అవమానించినప్పటికీ ప్రతీకారం తీర్చుకోవాలని భావించకు. ఓర్పు వహించు. "పూర్వం నేను అతణ్ణి అవమానించి ఉంటాను. లేదా పూర్వజన్మలో ఏదో పాపం చేసి ఉంటాను. అందుకే నాకీ అవమానం ఎదురైంది" అని భావించు. అలాగే నీకు ఎవరైనా హాని కలిగిస్తే వారిపై కోపగించుకోరాదు. కనీసం మనస్సులో కూడా ఆ కోపభయాలు ఉండరాదు. అప్పుడే ప్రశాంతత.

(8) ఇతరులు నీకు ఏది చేస్తే నీకు బాధ కలుగుతుందో - దానిని నీవు ఇతరులకు ఎట్టి పరిస్థితిలోను చేయరాదు. మహాభారతంలో విదురనీతిలో ఇలా చెప్పబడింది.

**కం||** ఒరులేయవి యొనరించిన;
నరవర యప్రియము తన మనంబున కగు,
దా నొరులకునవి సేయకునికి,
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.

కనుక ఇతరులకు హాని తలపెట్టరాదు, బాధ కలిగించరాదు. నీవు ఇతరులను నిందిస్తూ, బాధ పెడుతూ; భార్యా బిడ్డలను సరిగ్గా చూసుకోకుండా; నీ భాద్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా;

ఇతరులను మోసగిస్తూ శాంతిని కోరుకుంటే లభిస్తుందా? ఇతరుల మనశ్శాంతిని భగ్నం చేస్తూ నీవు మనశ్శాంతితో ఉండాలంటే కుదురుతుందా? కనుక చేతనైనంతవరకు ఇతరులను సంతోషపెట్టుటకు ప్రయత్నించు. అది నీకూ సంతోషదాయకం అవుతుంది.

(9) కోరికలను పెంచుకున్న కొద్దీ వాటిని తీర్చుకొనుటకు ఎందరినో ఆశ్రయించాల్సి వస్తుంది. ఎందరి వద్దనో చేయిచాపాల్సి వస్తుంది. కోరికలు అశాంతికి దారి తీస్తాయి. కనుక కోరికలను పెంచుకొని బిచ్చగాడివి కావద్దు. కోరికలను తగ్గించుకొని చక్రవర్తిలా జీవించు. అసలు కోరికలే దుఃఖానికి కారణాలవుతాయి. కోరికలు - మనశ్శాంతి అనేవి ఒక ఒరలో ఇమడలేని కత్తులు - అని తెలుసుకో.

(10) లౌకిక సంబంధమైన పనులు చేస్తున్నప్పుడు ఆందోళనలు సహజం. అహంకారంతో - కర్తృత్వభావంతో ఆ కర్మలు చేస్తుంటే అలజడి అశాంతి. కనుక అనవసరమైన భాధ్యతలను నెత్తిన పెట్టుకోకుండా తప్పని సరైన కర్మలను నిర్లిప్తంగా నిర్వహించు. చేతనైనంతవరకు ఇతరులకు ఉపకారం చేయాలని ప్రయత్నించు. సత్కార్యాలు, దైవకార్యాలు చెయ్యటానికి - వచ్చిన అవకాశాలన్నింటినీ వినియోగించుకో. అవి నీకు ప్రశాంతతనిస్తాయి. ప్రతి పనినీ



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

దైవస్మరణతో - భగవదార్పణ బుద్ధితో చేస్తుండు. అప్పుడు పరమశాంతి కలుగుతుంది.

(11) లౌకిక ప్రపంచంలో నీ కన్న తక్కువ స్థాయిలో నున్నవారితోను; ఆధ్యాత్మిక రంగంలో నీ కన్న ఎక్కువ స్థాయిలో నున్నవారితోను; నిన్ను నీవు పోల్చుకో. దీనివల్ల లౌకిక విషయాల పట్ల తృప్తి కలుగుతుంది; ఆధ్యాత్మిక విషయాలలో ఇంకా సాధన చేయాలని, తెలుసుకోవాలని తపన కలుగుతుంది.

(12) ఇతరులకున్నదాన్ని చూచి కళ్ళల్లో నిప్పులు పోసుకోవటమే అసూయ. దుర్యోధనుడు Best Ex. అసూయ అనేది నీ మనశ్శాంతిని మ్రింగివేసే రాక్షసి. అది ఒక పుండు లాంటిది. అసూయ మనిషిని సర్వనాశనం చేస్తుంది; ఆందోళన కలిగిస్తుంది. కనుక దాని విషయంలో జాగ్రత్తగా ఉండు. దానిని పోగొట్టుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నించు. అసూయలేనివాడికే జ్ఞానం తలకెక్కుతుంది. అనసూయ పుత్రుడే జ్ఞానస్వరూపుడైన దత్తాత్రేయుడు. అంటే నీలో జ్ఞానం కలగాలంటే నీవు అనసూయవు కావాలి. అంటే అసూయ లేనివాడవు కావాలి.

(13) భగవంతునితో సన్నిహితత్వాన్ని పెంచుకో. అదే నిజమైన సంపద. అంతటా - అందరిలో భగవంతుని దర్శించు. అందరి పట్ల వినయంతో మెలగుతూ అందరితో కలిసిమెలసి ఉండు. ఉదయం ప్రక్క మీది నుండి లేస్తూనే "భగవాన్! నేను నీ చేతిలో పనిముట్టును. నన్ను ఎలా


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

వినియోగించుకుంటావో, ఏ పనిలో వినియోగించుకుంటావో నీ ఇష్టం నేను దేనికి అర్హుణ్ణో దానికే వినియోగించు. ఈ బండిని నడిపేవాడివి నీవే". 'త్వమేవ శరణం మమదేవ దేవ' అంటూ ప్రార్థన చేస్తూ నీ దినచర్యను ప్రారభించు.

(14) నీవేదో పోగొట్టుకున్నానని బాధ పడకు. ఎందుకంటే - ఈ లోకంలోకి వస్తూ నీవు తెచ్చిందేమీ లేదు. అలాగే ఈ లోకం నుండి పోతూ నీవు తీసుకెళ్ళేదీ లేదు. అన్నీ ఎప్పుడూ ఇక్కడే ఉంటాయి.

(15) ఈ ప్రపంచం అనిత్యమైనది. మిథ్య అని పెద్దలు చెబుతున్నారు. కనుక ఈ ప్రపంచం నుండి ఆనందాన్ని పొందటానికి ప్రయత్నించకు. ఒక త్రాచు పాము కోరల నుండి అమృతాన్ని పొందాలని కోరుకోవటం ఎలాంటిదో - ఈ ప్రపంచం నుండి ఆనందాన్ని పొందాలనుకోవటం అటువంటిదే. ఈ ప్రపంచం స్వప్నం లాంటిదని మహాత్ములు, జ్ఞానులు చెబుతున్నారు. మనం వారికన్న జ్ఞానులం కాదు గదా!

(16) ఈ విశ్వంలో నేనొక గడ్డిపరక లాంటివాడినని - భగవంతుని ఇచ్ఛ ప్రకారం నడుచుకోవటం తప్ప నాకేమీ స్వతంత్రం లేదని భావించావా! నీ అహంకారం తగ్గుతుంది. ప్రశాంతత కలుగుతుంది.

(17) సాత్వికమైన ఆహారాన్ని తీసుకుంటూ, సామాన్య వస్త్రధారణ చేస్తూ, సద్గ్రంథాలను పఠిస్తూ, సత్పురుషుల సాంగత్యం చేస్తూ, సత్సంగంతో కాలం గడుపుతూ ఆధ్యాత్మిక జీవనాన్ని గడుపుతున్నట్లైతే నీకు గొప్ప మనశ్శాంతి లభిస్తుంది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

(18) ఎప్పుడైనా నీవు నిరాశకులోనైతే - ఏ కారణం చేతనైనా అశాంతి కలిగితే సత్పురుషుల వద్ద కెళ్ళి కూర్చో. వారితో మాట్లాడు. వారు చెప్పే విషయాలు విను. ఆ అవకాశం లేదా - సద్గ్రంథాలు పఠించు. భక్తుల యొక్క చరిత్రలను చదువు. వారు ఎన్ని కష్టాలు అనుభవించారో తెలుసుకుంటేనే నీ అశాంతి తొలగిపోతుంది.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**

# Audio CD, Video DVD, Book రూపములలో అందుబాటులో గలవు

I. మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, వనపర్వం, విరాటపర్వం....; జీవనసత్యాలు, ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది, కర్ణుడు, ప్రశ్నలు - సమాధానములు;

II. ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;

III. ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి

IV. శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు

V. ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, ముక్తిక

VI.భక్తి: శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి

VII. బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు

VIII. గురువు : గురువు యొక్క అవసరము, ఆషాఢ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

IX. సాధనలు : పరమార్థ సాధనలు, సమాధి అభ్యాసం



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**X. ఇతర గ్రంధములు : మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్ధ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సో2హం భావన ద్వారా ముక్తి**

**XI. మరెన్నో ఇతర గ్రంధములు**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**